



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 1 సంచిక : 220 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 15 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :220 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 15 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఛత్తీస్‌గఢ్‌లోని పవర్ ప్లాంట్‌లో పేలుడు... 9 మంది మృతి

- శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని వేదాంత పవర్ ప్లాంట్‌లో ప్రమాదం
- బాయిలర్ ట్యూబ్‌లో పేలుడు
- 30 మందికి పైగా గాయాలు



పెన్ పవర్ డెస్క్:ఛత్తీస్‌గఢ్‌లోని వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు చోటుచేసుకుంది. శక్తి జిల్లాలోని సింగితరాయ్ గ్రామంలోని ఈ విద్యుత్ ప్లాంట్‌లో మధ్యాహ్నం బాయిలర్ మిగతా 2లో

## క్వాంటం రంగంలో ఏపీ పయనీర్...

### టెస్ట్‌బెడ్‌లను జాతికి అంకితం చేసిన సీఎం చంద్రబాబు

- అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీల ప్రారంభం
- క్వాంటం టెక్నాలజీకి అమరావతిని లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తామన్న సీఎం చంద్రబాబు
- ఏఐ, క్వాంటం నైపుణ్యాల్లో 45 లక్షల మందికి శిక్షణ ఇవ్వాలని ప్రణాళిక
- డిసెంబరు నుంచి అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించనున్నట్టు వెల్లడి
- స్వదేశీ పరిజ్ఞానంతో క్వాంటం టెస్ట్‌బెడ్‌లను అభివృద్ధి చేసినట్టు తెలిపిన ప్రభుత్వం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టెక్నాలజీ రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది. ప్రపంచ క్వాంటం దినోత్సవం, అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని దేశంలోనే తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలను రాష్ట్రంలో ఆవిష్కరించారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో '1ఎస్', గన్నవరంలోని మేధా టవర్స్‌లో '1క్యూ' పేరిట ఏర్పాటు చేసిన క్వాంటం హార్డ్‌వేర్ టెస్ట్‌బెడ్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం జాతికి అంకితం చేశారు. ఈ చరిత్రాత్మక కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్, క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించి, ధ్రువీకరించే సామర్థ్యం కలిగిన తొలి రాష్ట్రంగా అవతరించింది.




**రాష్ట్ర భవిష్యత్తుకు సరికొత్త దిశ.. దేశంలో తొలి క్వాంటం ఫెసిలిటీలు ప్రారంభం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, క్వాంటం సైన్స్ వందేళ్లు పూర్తి చేసుకున్న వేళ, ప్రపంచ క్వాంటం దినోత్సవాన ఈ ఫెసిలిటీలను ప్రారంభించుకోవడం ద్వారా చరిత్ర సృష్టించామని అన్నారు. "విజ్ఞానమే సామాజిక ప్రగతికి చిహ్నం అని చెప్పిన అంబేద్కర్ గారి జయంతి నాడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ, మేధా టవర్స్‌లో 1క్యూ క్వాంటం సిస్టమ్‌ను ఏర్పాటు చేశాం. ఈ టెస్ట్‌బెడ్‌లను పరిశోధకులకు, కంపెనీలకు, విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నాం" అని తెలిపారు. భారత తొలి ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీలకు, అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాందికర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

**క్వాంటం టెక్నాలజీకి అమరావతి లాంచ్‌ప్యాడ్**

"పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత కీలకమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ అంతే ముఖ్యం. ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ అంతకన్నా ప్రధానం" అని చంద్రబాబు నొక్కి చెప్పారు. భవిష్యత్తును శాసించే శక్తి క్వాంటం సాంకేతికతలోనే ఉందని, అందుకే అమరావతిని క్వాంటం టెక్నాలజీకి లాంచ్‌ప్యాడ్‌గా మారుస్తున్నామని స్పష్టం చేశారు. ఐటీ రంగంలో తెలుగువారు పోషించిన కీలక పాత్రను మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

### ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ

- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ
- రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కీలక విజ్ఞప్తి
- 2029 ఎన్నికల నుంచే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పిలుపు
- ఇది పార్టీలకు అతీతమైన, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని వెల్లడి
- ప్రధాని మోదీ సంకల్పాన్ని సమష్టిగా బలపరుద్దామని చంద్రబాబు విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్:చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని రాజకీయ మిగతా 2లో




## దివ్యాంగ విద్యార్థుల ఎవరెస్ట్ సాహసయాత్ర...

### జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- ప్రత్యేక అవసరాలు గల 21 మంది విద్యార్థుల ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం
- దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ వినూత్న కార్యక్రమం
- ఉండవల్లిలో యాత్రను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్
- కసి, పట్టుదలే మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని విద్యార్థులకు ఉద్బోధ
- సమాజంలో మార్పు కోసం ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:కసి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, ఎదు రయ్యే సవాళ్లను అధిగమించి ప్రపంచాన్ని జయించాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో దేశ చరిత్రలోనే ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రత్యేక అవసరాలు గల 21 మంది దివ్యాంగ విద్యార్థుల బృందం చేపట్టనున్న నేపాల్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణ యాత్రను మంత్రి లోకేశ్ మంగళవారం ఉండవల్లిలోని మిగతా 2లో

## ఆ సోషల్ మీడియా ట్రోలింగ్ అంతా ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్

- రెడ్ బుక్ పేరుతో లోకేశ్ అల్లకల్లోలం సృష్టిస్తున్నారన్న భరత్
- అమరావతి కోసం రూ. 2 లక్షల కోట్లు అప్పులు చేయడం అసాధ్యమని వ్యాఖ్య
- జగన్ కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో ట్రోల్స్ చేయిస్తున్నారని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జయంతికి, మిగతా 2లో




## అమరావతి కాదు.. ప్రజలు 'చంద్రావతి' అని పిలుస్తున్నారు



- అమరావతిని ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్న చింతా మోహన్
- తిరుపతిని రాజధానిగా చేయాలని సూచన
- నియోజకవర్గాల విభజన దేశ విభజన భావజాలానికి దారి తీయవచ్చని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశంపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రె స్ నేత చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢి ల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, అమరావతి నిర్మాణంపై అభ్యంతరాలు వ్యక్తం మిగతా 2లో

## మోదీకి ట్రంప్ ఫోన్...

### 40 నిమిషాల పాటు సంభాషణ

- ఈ సంవత్సరం వీరిద్దరు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది మూడోసారి
- ద్వైపాక్షిక సహకారం సాధించిన పురోగతిపై చర్చించినట్లు వెల్లడి
- పశ్చిమాసియా ఉద్రిక్తతలు, హర్మూజ్ జలసంధిపై చర్చించామన్న మోదీ

మిగతా 2లో



## నన్ను నమ్మండి... ఇవి మోసపూరితమైనవి కావు

### తమిళనాడు ఓటర్లపై విజయ్ హామీల వర్షం



- తిరుప్పూర్ ఎన్నికల సభలో కీలక హామీలు ప్రకటించిన టీవీకే అధినేత విజయ్
- చేనేత కార్మికులు, రైతులు, ప్రభుత్వ ఉద్యోగులే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు
- ఏప్రిల్ 16న పార్టీ పూర్తిస్థాయి మేనిఫెస్టో విడుదల చేస్తామని వెల్లడి
- తమిళనాడులో 'విజిల్ విప్లవం' కోసం తనకు మద్దతు ఇవ్వాలని ప్రజలకు పిలుపు

పెన్ పవర్ డెస్క్:మిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్.. తన ఎన్నికల ప్రచారంలో హామీల వర్షం కురిపించారు. తమిళనాడు రాజకీయాల్లో కీలకమైన కొంగు ప్రాంతంలోని టెక్స్టైల్ హబ్‌గా పేరుగాంచిన తిరుప్పూర్‌లో మంగళవారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు, రైతులు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని పలు కీలక సంక్షేమ పథకాలను ప్రకటించారు. తమ పార్టీ పూర్తిస్థాయి ఎన్నికల మేనిఫెస్టోను ఏప్రిల్ 16న పుస్తక మిగతా 2లో



## బీహార్ నూతన ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి

- బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన సామ్రాట్ చౌదరి
- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం
- కుష్వాహా సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి

మిగతా 2లో

## నియోజకవర్గాల పునర్విభజన...

### 543 నుంచి 850కి పెరగనున్న లోక్ సభ స్థానాలు

- ఈ నెల 16న పార్లమెంటులో పునర్విభజన, మహిళ్ రిజర్వేషన్ బిల్లులు
- బిల్లులకు సంబంధించి ఎంపీలకు సమాచారం
- రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు సీట్లు పెరిగే అవకాశం



పెన్ పవర్ డెస్క్:నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రకారం, లోక్ సభ సీట్లు 543 నుంచి 850కు పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 16న నియోజకవర్గాల పునర్విభజ న బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారా లశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. బిల్లులకు సంబంధించిన ప్రతులను పంపించింది. పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో మిగతా 2లో

## తెలంగాణలో మండుతున్న ఎండలు... పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

- పలు ప్రాంతాల్లో 42 డిగ్రీలుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు
- ఉదయం 9 నుంచి భానుడి భగభగ
- గురువారం నుంచి మరింత పెరగనున్న ఎండల తీవ్రత



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచే భానుడి భగభగతో ప్రజలు మిగతా 2లో

# కొమరోలు ఎస్సీ హాస్టల్ కు శాశ్వత భవనం నిర్మాణానికి 3 కోట్లు మంజూరు

## కొమరోలులోని ఎస్సీ బాలుర హాస్టల్ను సందర్శించి తనిఖీ చేసిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి

## హాస్టల్లోని వసతి సౌకర్యాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి.



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**

కొమరోలు లోని ఎస్సీ బాలుర హాస్టల్ కు పక్కా భవనం నిర్మించేందుకు రాష్ట్ర సాంఘిక శాఖ మాత్యులు డోలాబాల వీరాంజనేయులు మూడు కోట్ల రూపాయలు విడుదల చేశారని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన కొమరోలు లోని ఎస్సీ బాలుర హాస్టల్ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు భోజనం ,విద్య తదితర విషయాలను పరిశీలించి సిబ్బందితో వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ ,కొమరోలు లోని ఎస్సీ బాలుర వసతి గృహంలో 114 మంది విద్యార్థులు ఉండగా, మంగళవారం 25 మంది విద్యార్థులు మాత్రమే హాజరైనట్టుగా గుర్తించామన్నారు .హాస్టల్ను అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారని ,114 మంది విద్యార్థులకు కేవలం ఒక బాత్రూమ్ ,ఒక మరుగుదొడ్డి మాత్రమే ఉన్నదని, వంట చేయుటకు కూడా సరైన సౌకర్యం లేదని దీనితో విద్యార్థులు , సిబ్బంది తీవ్ర ఇబ్బందులు గురవుతున్నట్లుగా గుర్తించామన్నారు .హాస్టల్ లో ఉన్న సౌకర్యాలు కేవలం 25 మంది విద్యార్థులకు మాత్రమే సరిపోగలవని, మిగిలిన దాదాపు 90 మంది విద్యార్థుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. కొమరోలు లోని ఎస్సీ హాస్టల్ కు శాశ్వత భవనం అవసరం ఉన్నట్లుగా తాము చేసిన విజ్ఞప్తికి స్పందించిన రాష్ట్ర సాంఘిక శాఖ మాత్యులు డోలా బాల వీరాంజనేయులు తక్షణమే మూడు కోట్ల రూపాయలు మంజూరు చేశారని అంటూ మంత్రి బాల వీరాంజనేయులుకు ధన్యవాదాలు తెలిపారు.త్వరలో స్థల సేకరణ చేసి భవన నిర్మాణం పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ బాలుర ,బాలికల వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు ,ఆదర్శ పాఠశాలలు ,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తదితర సంస్థలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన సన్న బియ్యంతో కూడిన భోజనం ,విద్యాబోధన అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి హాస్టల్ ను సందర్శించిన సమయానికి ఆ హాస్టల్ వార్డెన్ రామచంద్ర రెడ్డి హాస్టల్ లో లేకపోవడంతో సిబ్బందితో ఆయన వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి స్వయంగా విద్యార్థులకు భోజన పదార్థాలు వడ్డించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ హాస్టల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలసిందిగా విద్యార్థులను కోరారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి తగిన సౌకర్యాలు ,నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ సిబ్బందిని ఆయన ఆదేశించారు .హాస్టల్లో ఉంటున్న విద్యార్థులలో దాదాపు 40 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసి ఇళ్లకు వెళ్లారని, మిగిలిన విద్యార్థులలో అంబేద్కర్ జయంతి సెలవు సందర్భంగా ఇళ్లకు వెళ్లారని సిబ్బంది ఎమ్మెల్యే వివరించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొనేని వెంకటేశ్వర్లు యాదవ్, ఇడమకల్లు సహకార సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు బిజ్జాల తిరుమలరెడ్డి, షేక్ హసీనా, గజ్జలకొండ నారాయణ, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, కొమరోలు మండల పరిషత్ మాజీ కోఆప్షన్ నెంబర్ షేక్ నబి, నల్లగుంట్ల ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్ రెడ్డి, బాదినేని పల్లె పంచాయతీ తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి, వట్టివేపాను పల్లె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు లక్ష్మీ నరసయ్య, కొమరోలు ఎంపీడీవో రమేష్ బాబు, ఎంఈఓ వెంకటేశ్వర్లు తో పాటు పలువురు అధికారులు , తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. శాసనసభ్యులు అశోక్ రెడ్డి కొమరోలు మండల పర్యటనను పురస్కరించుకుని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తన సిబ్బందితో పర్యవేక్షించారు.



పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# కోవూరులో సూర్యఘర్ పథకానికి శ్రీకారం

-ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

-నియోజకవర్గంలో 225 కోట్లు ఖర్చు చేయబోతున్నట్లు తెలిపిన ఎమ్మెల్యే

-మొదటి విడతలో 2,619 ఇళ్లకు సౌరవెలుగులు -అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపు





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 14**

నిరుపేద ఎస్సీ ఎస్టీ ఇళ్లల్లో సౌర వెలుగులు తీసుకొచ్చే ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని కందుకూరు మండలంలోని కోవూరు ఎస్సీ కాలనీలో, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. పథకం కింద గ్రామంలో 30 ఇళ్లను ఎంపిక చేయగా, 7 ఇళ్లలో ఎమ్మెల్యే స్విచ్ ఆన్ చేసి పథకానికి శ్రీకారం చుట్టారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, ముందుగా ఎస్సీ కాలనీలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క ఇంటికి 1.20 లక్షలు ఖర్చు చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చును భరిస్తున్నాయని తెలిపారు. ఇందులో లబ్ధిదారుడు ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. పాతికేళ్ల వరకు ప్రభుత్వమే వాటి నిర్వహణ బాధ్యత చూస్తుందన్నారు. ఒక్కొక్క ఇంట్లో 2 కిలోవాట్ల కెపాసిటీతో సోలార్ ప్యానల్స్, బ్యాటరీలు ఏర్పాటు చేస్తారని, ఏడాదిలోపు సోలార్ సిస్టం అందుబాటులోకి వస్తుందన్నారు. సొంత భవనం ఉండి, నెలకు 200 లోపు యూనిట్లు విద్యుత్ వాడేవారు ఈ పథకానికి అర్హులని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలో మొత్తం 18,830 మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసి, 225 కోట్ల రూపాయలతో పథకాన్ని అమలు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. మొదటి విడతగా 2,619 ఇళ్లకు సౌర వెలుగులు వస్తాయన్నారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో 513, రూరల్ పరిధిలో 697, వలేటివారిపాలెం మండలంలో 517, లింగసముద్రం మండలంలో 237, గుడ్లూరు మండలంలో 297, ఉలవపాడు మండలంలో 414 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం అభివృద్ధి పైనే కాకుండా, సంక్షేమ కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. సూర్య ఘర్ పథకాన్ని ఎస్సీ ఎస్టీలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులు, నాయకులు ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లిన సందర్భంలో వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, సంక్షేమ పథకాల అమలు గురించి తెలుసుకున్నారు. కొంతమంది నుంచి అర్జీలు స్వీకరించి, త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కందుకూరు మండలానికి రామతీర్థం నీటిని అందించేందుకు 30 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఈ వీరయ్య, ఏడీఈలు రాఘవేంద్రరావు, విజయ్ బాబు, యుగంధర్, ఏఈలు శ్రీనివాసులు, నరసింహం, మధుబాబు, ఫిరోజ్, మండల టిడిపి అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చుంచు హరిబాబు, మండల మాజీ అధ్యక్షుడు నార్నె రోశయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరు శైలజ,రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, నాదెళ్ల మాధవరావు, మహేంద్ర, తోపూరి రామారావు, రవి, పల్నాటి హనుమంతరావు, నల్లపు మధు, శివయ్య, అక్కయ్య, మాధవ, నాగినేని శివరాం, చల్లా నాగేశ్వరరావు, గోచిపాతల మోషే, గంగవరపు బ్రహ్మయ్య, రామచంద్రారెడ్డి, చిరంజీవి రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల దేవుడు అంబేద్కర్

## ఆయన బాటలోనే నా ప్రయాణం -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## అంబేద్కర్ జయంతి రోజున ఎమ్మెల్యే ఘననివాళి

## ఏఎంసి చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించిన ఘనత మాది

## కందుకూరులో అంబేద్కర్ భవన్ నిర్మిస్తామన్న ఎమ్మెల్యే



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 14**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని కందుకూరులోని టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. తరువాత పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత ప్రజా సంఘాల నేతలతో కలిసివెళ్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి, అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. అక్కడే అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు. నిర్వాహకులు రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ ప్రజలు నిత్యం స్మరించుకోవాల్సిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. స్వలాభం చూసుకోకుండా, అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాంతం కష్టపడ్డారని అన్నారు. చిన్నప్పుడు పాఠశాలలో అంటరానితనానికి గురైన తరువాత పట్టుదలతో... అందరికీ సమాన హక్కులు కల్పించాలన్న లక్ష్యంతో భారత రాజ్యాంగానికి రూపకర్తగా మారారని ఎమ్మెల్యే తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని నాగేశ్వరరావు చెప్పారు. ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో ఏర్పాటైన నిలువెత్తు విగ్రహాలు అంబేద్కర్ గొప్పతనానికి సాక్షాలుగా నిలుస్తున్నాయని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు కొనసాగించేలా, ఆయన చూపిన బాటలోనే తన ప్రయాణం సాగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి స్పష్టం చేశారు. కందుకూరు పట్టణంలో త్వరలో అంబేద్కర్ భవన్ నిర్మించి అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ముఖ్యంగా కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించిన సంగతిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. దళిత బహుజనులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, రూరల్ అధ్యక్షుడు బూస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూరిమిట్ల మాల్యాద్రి, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, ఎస్సీ నేతలు రాయపాటి శ్రీను, గోచిపాతల మోషే, మట్టిగుంట శ్రీను, మెండా లెనిన్, చనుమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, బద్దిపూడి శిఖామణి, మణికే మాల్యాద్రి, సుదర్శి శ్యామ్, కోటపూరి శ్రీను, యల్లంటి మాల్యాద్రి, పులి నాగరాజు, చింతల సింగయ్య, జడ రవీంద్ర, బెంజిమన్, లింగాబత్తిన మాల్యాద్రి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, టిడిపి నేతలు నార్నె రోశయ్య, అల్లం వెంకటేశ్వర్లు, సోమినేని రవీంద్ర, ముచ్చు శ్రీను, ముచ్చు వేణు, కూనం నరేంద్ర, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, కంసాని మయూరి, అశ్విని సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

## ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత






**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఏప్రిల్ 14**

స్థానిక అగ్నిమాపక కేంద్రంలో అగ్గిమాపక వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారోత్సవాలను ప్రారంభించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈనెల 23 వరకు వారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సిబ్బంది అగ్ని ప్రమాదాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. వేసవిలో ప్రమాదాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నారులకు అగ్గిపెట్టెలు, లైటర్లు, టపాకాయలు, ఇతర మండే పదార్థాలకు దూరంగా ఉంచాలన్నారు. ముఖ్యంగా వంటింట్లో గాలి వెలుతురు ఉండే విధంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్యాస్ లీకలపై అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను అరికట్టుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం అగ్గిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను తీర్చిదిద్దటంలో అంబేద్కర్ తన శక్తి యుక్తులను ధార పోశారు

## సామాన్యుల హక్కుల కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

## అంబేద్కర్ జయంతి వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**



గిద్దలూరు పట్టణంలోని క్లబ్ రోడ్డు వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1947 లో స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యం ఎన్నో రాష్ట్రాల , కులాలతో ఉన్నదని,అన్ని వర్గాలు , కులాలతో ఉండటానికి కారణం ఆ మహనీయుడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ అని రాబోవు రోజుల్లో ఆయన కలలు నెరవేర్చే దిశగా మనం అందరము కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సామాన్యుల హక్కుల కోసం ఆయన చేసినకృషి వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో మండల పట్టణ నాయకులు , అధికారులు, జై భీమ్ అభిమానులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## సచివాలయానికి వాటర్ ప్యూరిఫైయర్‌ను బహుకరించిన రెబ్బవరపు మాల్యాద్రి



**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కందుకూరు మండలం , కొండికందుకూరు సచివాలయానికి మంగళవారం వాటర్ ప్యూరిఫైయర్ ను కందుకూరు నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి బహుకరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సచివాలయం సిబ్బంది దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెబ్బవరపు మాల్యాద్రిని సచివాలయం సిబ్బంది గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు ఈదర పెద్ద నరసయ్య , మెండా నరసింహారావు, నిమ్మకాయల రామకృష్ణ , గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కందుకూరు మండలం డిప్యూటీ ఎంపీడీవో పి ఓబులేసు , సచివాలయం కార్యదర్శి రాంబాబు , ఏఎన్ఎం మద్దాళి అరుణ , డిజిటల్ అసిస్టెంట్ రఘు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 14**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పునస్కరించుకొని ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యం లో బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడు ను స్మరించుకుంటూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఉన్నత ఆశయాలతో ఆయన చూపిన బాటలో నడుస్తూ, సమసమాజ స్థాపనకు పునరంకితమవుదాం అని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, కులమతాల రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేస్తూ, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షిస్తూ, సామాజిక న్యాయం అందరికీ అందేలా చూడటం మన బాధ్యత గా మెలగడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం లో షేక్ మహబూబ్ బాషా, షబ్బీర్ భాయ్, హబీబుల్లా, బేగ్, ఖాజా హుస్సేన్, జిలాని, నాయీముల్ల , రహమతుల్లా పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు.. 21వ శతాబ్దంలో అతిపెద్ద నిర్ణయం : డాక్టర్ ఏలూరి

**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 14**



మహిళ రిజర్వేషన్ బిల్లు 21వ శతాబ్దంలో సరికొత్త, అతిపెద్ద చారిత్రక అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పూర్తి స్థాయిలో ఆమోదం పొందనుందని, ఈ ప్రక్రియ భారత పార్లమెంటు చరిత్రలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలవబోతుందని ఆయన అన్నారు. ప్రధాని మోదీ చెప్పినట్టు 2029న లోగా మహిళా రిజర్వేషన్ చట్టం అమల్లోకి వస్తుందని,దీని ద్వారా లోక్‌సభ రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించబడుతుందని తెలిపారు. ఈ బిల్లు మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచడమే కాకుండా, నిర్ణయాత్మక స్థాయిలో వారి పాత్రను బలపరుస్తుందని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని,నారీ శక్తి వందన్ సమ్మేళన్ ద్వారా మహిళ సాధికారతకు బలమైన పునాది వేయబడిందని పేర్కొన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని, సమానత్వం, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలకు ఈ చట్టం దోహదం చేస్తుందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. మహిళల సాధికారతతో దేశం మరింత వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి తరాలకు ఆదర్శం..! పోట్ల గోవింద్

**పుల్లల చెరువు, పెన్ పవర్, ఏప్రిల్ 14**

పుల్లల చెరువు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచే కార్యక్రమాలు ప్రారంభమై పట్టణమంతా ఉత్సాహభరిత వాతావరణంలో మునిగిపోయింది. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని అంబేద్కర్‌పై తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలు, జెండాలు చేతబట్టి యువకులు, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.జై భీమ్, అంబేద్కర్ అమరుడు వంటి నినాదాలతో ఊరంతా మార్మోగింది. ర్యాలీకి ప్రజలు ఇళ్ల ముందు నిలబడి అభినందనలు తెలుపుతూ పూలు చల్లడం విశేషంగా నిలిచింది.ర్యాలీ అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో పలువురు నాయకులు, మేధావులు మాట్లాడారు. అంబేద్కర్ జీవిత గాథ అనేది కేవలం చరిత్ర కాదు, ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని వారు పేర్కొన్నారు. కష్టాలను అధిగమించి ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన జీవిత ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాముఖ్యత వంటి విలువలను అంబేద్కర్ తన జీవితాంతం పాటించారని, వాటిని సమాజంలో స్థాపించేందుకు అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన రచించిన రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసిందని, అణగారిన వర్గాలకు హక్కులు, గౌరవం కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని వివరించారు. యువత అంబేద్కర్ ఆశయాలను కేవలం జయంతి రోజునే కాకుండా





నిత్యజీవితంలో ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. విద్య, క్రమశిక్షణ, సమాజ సేవ అనే మూడు సూత్రాలను పాటిస్తేనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని సూచించారు. సమాజంలోని అసమానతలను తొలగించి సమగ్ర అభివృద్ధి సాధించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు ఎస్ ఐ సాంబశివరావు, టీడీపీ మాజీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, నాయుడుపాలెం ఎంపీటీసీ వెంగయ్య,మేడికొండ లక్ష్మణ్, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఉప్పల హనుమంత్, టీడీపీ మాజీ మండల కన్వీనర్ పల్లపాటి బాధరయ్యా, ఆర్మీ బుజ్జి, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేసనపల్లి బక్కయ్య, మాజీ ఎంపీటీసీ కాయ కోకుల ఇదేమ్మ, మాజీ సర్పంచ్ బడిపాటి ఓబులు, మైనార్టీ నాయకులు ఎస్ కె.భాషా, బిజెపి నాయకుడు మల్లికార్జున,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి నివాళులర్పించిన మున్సిపల్ కార్మికులు, ముఠా కార్మికులు

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**



దేశంలో అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనకబడిన తరగతులకు చెందిన ప్రజానీకం తరతరాలుగా ఎదుర్కొంటున్న సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనుభావుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఆవులయ్య కొనియాడారు. 135 వ, జయంతి సందర్భంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీ ఆవులయ్య మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మనుధర్మ శాస్త్రం, సనాతన ధర్మం పేరుతో ప్రజల మధ్య మత వైశ్యామ్యాలు సృష్టించే కుట్రలు జరుగుతున్నాయని ఇటువంటి కుట్రలకు వ్యతిరేకంగా ఆనాడు అంబేద్కర్ నికరంగా నిలబడి పోరాడారు. దేశం అభివృద్ధి చెందాలంటే కుల వ్యవస్థ పోవాలని, సమాజంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించి నప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ లక్ష్యం దిశగా భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డి రుతమ్మ మాట్లాడుతూ నేడు దళితులు ,మహిళలు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని అన్నారు. కార్మిక వర్గానికి కనీస వేతనాలు, గౌరవంగా బతికేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని భారత రాజ్యాంగంలో పొందుపరచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. దేశంలో ప్రైవేటీకరణ విధానాలు వేగమందుకున్నాయన్నారు, మరోవైపు లేబర్ కోడ్స్ పేరుతో కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తహతహలాడుతున్నాయని. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలను భారతదేశ సంపద మొత్తాన్ని వారికి కట్టబెట్టేందుకు పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం మురళి, పి రవి, కే బాలయ్య, బాబు, ఏసురత్నం , కె నర్సయ్య, బి బాలస్వామి ముఠా కార్మిక సంఘం నాయకులు పి శ్రీనివాసులు చందు సిఐటియు మండల కన్వీనర్ బి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం కృషిచేసిన పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**

సమానత్వం ,సామాజిక న్యాయం కోసం కృషిచేసిన పోరాటయోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయితీలో కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ సందర్భంగా వెంకటేశ్వర్లు యాదవ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయవలసిన అవసరం అందరి పైన ఉన్నదని అంటూ కార్యక్రమానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో వేళ్ళూని కోనిపోయిన అంటరానితనం, అస్పృశ్యతలను సమూలంగా నిర్మూలించి దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప పోరాట యోధుడు అని ఆయన పేర్కొన్నారు



.డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి స్పందన బోయిన భూపాల్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయండి

### జిల్లా కలెక్టర్ విజయ సునీత



**మార్కాపురం రూరల్ పెన్ పవర్ ఏప్రిల్ 14**

నవ భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ జ్ఞాని,న్యాయ కోవిదుడు,భారతదేశ దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ యం విజయ సునీత అన్నారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని అఖిల భారత మాల సంఘాల జేఏసీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు నందం శేఖర్ ఆధ్వర్యంలో స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బిల్లా ఇశ్రాయేలు,లింగాల రామయ్య,డొక్కా రవి,అంబడిపూడి చిన్నరామయ్య,కూకట్లపల్లి అప్పన్న, గొట్టముక్కల శ్రీనివాసులు,లింగాల శ్రీనివాసులు,బల్లాని రమణ,నందం దానమయ్య, ప్రసాదు,భాస్కర్, మల్లికార్జున చిలకపాటి నాగచైతన్య పాల్గొన్నారు.



## ఎర్రగుంట్లలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**

కొమరోలు మండలం అల్లినగరం పంచాయతీలోని ఎర్రగుంట్ల గ్రామంలో దళిత మహాసేన సంఘ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా ఆ గ్రామంలోని హరిజనవాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దళిత మహాసేన కార్యదర్శి దాసరి భాస్కర్ అధ్యక్షత వహించగా దళిత మహాసేన అధ్యక్షులు దాసరి ఆదిమాల కొండయ్య, ఉపాధ్యక్షులు కొమ్మలపాటి వెంకట సౌమ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హరిజనవాడలో గతంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత మహాసేన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సందర్భంగా దళిత మహాసేన కార్యదర్శి దాసరి భాస్కర్ మాట్లాడుతూ, దళిత, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువరానివని పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదువుకొని మేధావిగా పేరుపొందిన డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి లిఖిత రాజ్యాంగ కమిటీకి అధ్యక్షత వహించి రాజ్యాంగాన్ని నిర్మించి భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన పేర్కొని నివాళులర్పించారు. అంటరానితనం, అస్పృశ్యతను రూపుమాపి భారతదేశ ప్రజలందరినీ ఒకతాటిపై నడిపి భారతదేశం గర్వించ తగిన వ్యక్తి, గొప్ప సంఘసంస్కర్త అంబేద్కర్ అని పేర్కొన్నారు .ఆ కార్యక్రమంలో దళిత మహాసేన అధ్యక్షులు దాసరి ఆదిమాల కొండయ్య, ఉపాధ్యక్షులు కొమ్మలపాటి వెంకట సౌమ్య, కార్యదర్శి దాసరి భాస్కర్, సంయుక్త కార్యదర్శి దాసరి రామకృష్ణ, కోశాధికారి కోలా సిద్దేశ్వరయ్య, సంయుక్త కోశాధికారి గంధం శాంతి నారాయణ తో పాటు ఆ గ్రామ ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు

### స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి




**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ విద్యావేత్త దివంగత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులని ప్రత్యేక అధికారి దేవి రెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి అన్నారు. మండలంలోని మల్లవరం గ్రామ సచివాలయంలో మంగళవారం నాడు అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను వివరించారు. అటువంటి మహనీయుని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ గట్టి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాదాలవారిపాలెం సొసైటీ చైర్మన్ వై వెంకటేశ్వర రెడ్డి, పంచాయితీ కార్యదర్శి మారెళ్ళ పద్మ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

# భారీ ర్యాలీ నిర్వహించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాఖ్య



మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఏప్రిల్ 14

ప్రపంచం మెచ్చిన మహనీయుడు నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రముఖ న్యాయవాది నూతలపాటి.దేవరాజ్ తెలిపారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక కోర్టు సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు.ముందుగా సెవెన్ హిల్స్ సెంటర్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అంతా కూడా భారత



రాజ్యాంగ వర్ధిల్లాలి,జై సంవిధాన్, జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నినాదాలతో యువకులు హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరై గ్రంథాలయం ఏర్పాటుకు నిర్మించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు..సమాజంలో ఉన్న వివక్షతలను రూపుమాపడానికి ఆజన్మాంతం కృషిచేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు నూతలపాటి దేవరాజు మాట్లాడుతూ సమాజంలో ఉన్న వివక్షత అనే చీకటిని పారద్రోలుటకు చదువు ఒక్కటే ఏకైక మార్గమని సూచించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిక్సూచిగా మారాడని తెలిపారు.ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించి సమాజాభివృద్ధి కి పాటుపడాలని కోరారు. అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనమైన నివాళులర్పించినట్లు అవుతుందని తెలిపారు. ఎన్నో కష్టనష్టాలను సామాజిక వివక్షతను ఎదుర్కొని భావి తరాల భవిష్యత్తు కోసం రాజ్యాంగాన్ని రచించి హక్కులను ప్రసాదించారని పేర్కొన్నారు.నేడు దళిత బహుజనులు హుందాగా బ్రతకగలుగుతున్నారు అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుణ్యమేనని తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు..అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతగుంట్ల బాబు,నూతల పాటి రాజు,దార్ల రత్నకుమార్, నరసింహారావు, బహుజన సంఘాల నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 14

పొదిలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నాడు వేడుకలను పండుగ వాతావరణంలో, ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఏబీ ఎం పాఠశాల వద్ద గల అంబేద్కర్ విగ్రహం తోపాటు మాజీ ప్రధాని దివంగత డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్పి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే పలుచోట్ల అంబేద్కర్ బర్త్ డే కేక్ లను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస, మర్రిపూడి మండల పరిషత్ అధ్యక్షులు వాకా వెంకటరెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా కార్యదర్శి బెల్లంకొండ విజయలక్ష్మి, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలి

అమడసాని బాలకేశవరెడ్డి



సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 14

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి అన్నారు మండలంలోని కోవిలంపాడు గ్రామ సచివాలయంలో మంగళవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది సమక్షంలో భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి షేక్ రజ్జబ్ భాషా , సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులతో కలిసి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని, ఆయన చూపిన బాటలోనే సమాజాభివృద్ధికి దిక్సూచి అని పేర్కొన్నారు ప్రపంచంలోనే అత్యంత విద్యావేత్తగా మన్ననలు పొందారని కొనియాడారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మనోజ్, డిజిటల్ అసిస్టెంట్ చిరంజీవి, సోడా ఆదినారాయణ, నీటి సంఘం అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ కిషోర్, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ తౌఫిక్, విద్యా కమిటీ చైర్మన్ చందలూరి బాల కాశయ్య, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం ఉన్నంతవరకు అంబేద్కర్ గుర్తింపు చెక్కుచెదరదు

-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం -మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

-అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దివి శివరాం

కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 14

భారతదేశ ఉన్నంతవరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఎవరు మర్చిపోరని అందరి హృదయాల్లో చిరస్థాయిగా జీవించి ఉంటారని మాజీ ఎమ్మెల్యే దివి శివరామ్ అన్నారు. ప్రపంచ మేధావి, ఆర్థికవేత్త, అంటరానితనం నిర్మూలన, సామాజిక న్యాయం, సమానత్వం కోసం అలుపెరగని పోరాటాలు చేసిన పోరాటయోధులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శివరాం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ భారతదేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని యువతకు శివరాం పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలతో స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీలోని పేద , బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఐటీ శాఖ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ సంస్థలు స్థాపించి వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వ , ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కష్టపడి పనిచేస్తున్నారని శివరాం కొనియాడారు. శివరాం వెంట



లింగసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వేముల గోపాలరావు, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, అనంతసాగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బైరపనేని కోటయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శిక్షణ తరగతుల మాజీ కో-ఆర్డినేటర్ కాకర్ల మల్లికార్జున రావు దామా రాంబాబు, కందుకూరు నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కో - ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు , కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్ చంద్ర, కందుకూరు మండలం తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కలవకూరి మణికుమార్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ విజయ సునీత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఏప్రిల్ 14

సమాజంలో అంటరానితనం, కుల వివక్షత,సామాజిక చైతన్యం కోసం అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డా. బీ ఆర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తదితరులు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యంలో సామాజిక వివక్షత, అంటరానితనాన్ని ఎదుర్కొని ఎంతో కష్టపడి చదివి అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించిన విషయాన్ని గుర్తు



చేశారు. అంటరానితనం నిర్మూలన కోసం,దళితుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి సఫలీ కృతుడయ్యాడని కొనియాడారు.రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడిగా రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని లిఖించుకున్నారని తెలిపారు. దేశ మొదటి న్యాయశాఖ మంత్రిగా సమగ్రంగా బాధ్యతలు నిర్వహించి చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆనాటి సమాజ పరిస్థితులను తట్టుకొని తన విద్య, అపార మేదస్సుతో అనుకున్న లక్ష్యాలను సాధించారన్నారు. చదువు,సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ నినాదాన్ని నేటి యువత పాటించాలన్నారు. వర్ణ వివక్షత లేని సమాజాన్ని చూడటమే మనం జాతికిచ్చే అసలైన సంపదని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాగరాజు, ఏ ఎస్ డబ్ల్యూ వో శివ నాయక్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఇతర ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన డిఎస్పిని కలిసిన కైపు వెంకటకృష్ణారెడ్డి



దర్శి ఏప్రిల్ 14 పెన్ పవర్

దర్శి నూతన డిఎస్పి గా బాధ్యతలు చేపట్టిన ఈ బాల మురళీకృష్ణ ను కార్యాలయంలో సత్కరించిన రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్ కేకేసి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి కైపు వెంకటకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశానికి దర్శి పట్టణంలో ట్రాఫిక్ సమస్యల గురించి నియోజకవర్గ శాంతిభద్రతల గురించి అలాగే తాళ్లూరు మండలంలో ఇటీవల జరిగిన మానభంగం కేసు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు కొడవటికంటి ప్రశాంత్ దర్శి మండలం పరిశీలకులు ఈరిగినేని వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యాలయంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు



కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 14

మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కందుకూరు వైయస్సార్‌సీపీ కార్యాలయంలో వైయస్ఆర్ సీపీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలు సమర్పించిన వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యచరణ మహోన్నతమైనదని కొనియాడారు. కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రజలందరూ ఒక్కటేననే భావంతో భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజల మధ్య కుల, మత విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మహోన్నత మానవతావాది అంబేద్కర్ స్ఫూర్తితో విభేదాలు లేకుండా ప్రజలందరూ అంబేద్కర్ స్ఫూర్తిని స్వీకరించి ఐక్యంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, రావులకొల్లు బ్రహ్మానందం, కాకర్ల రాజగోపాల్, వల్లూరి కోటేశ్వరరావు, ఉచ్చులూరి రవీంద్ర, పల్నాటి చెన్నయ్య, బద్దిపూడి ప్రభాకర్ రావు,చక్కా సింగయ్య,చీమల రాజా,కరేటి సుబ్బారావు,షేక్ సుల్తాన్, చింతలపూడి సురేష్, షేక్ రహీం, తల్లపనేని గోపి, యద్దల మాధవరెడ్డి, దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## గిద్దలూరులో తప్పిన అగ్ని ప్రమాదం!



గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14

గిద్దలూరు పట్టణంలోని పశువుల ఆసుపత్రి ఎదురుగా వీధిలో తప్పిన అగ్ని ప్రమాదం. ఇండ్ల మధ్యలో ఉన్న వరిగడ్డి వామిలో మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పీ ప్రమాదాన్ని నివారించార. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దీనితో స్థానిక ప్రజలు ఒక్కసారిగా ఊపిరిపించుకున్నారు.

## గిద్దలూరులో తప్పిన అగ్ని ప్రమాదం!



గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14

గిద్దలూరు పట్టణంలోని పశువుల ఆసుపత్రి ఎదురుగా వీధిలో తప్పిన అగ్ని ప్రమాదం. ఇండ్ల మధ్యలో ఉన్న వరిగడ్డి వామిలో మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పీ ప్రమాదాన్ని నివారించార. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దీనితో స్థానిక ప్రజలు ఒక్కసారిగా ఊపిరిపించుకున్నారు.

## నలమల్ల ఘాట్ రోడ్డులో లారీ -ఆర్టీసీ బస్ డీ

ప్రయాణికులకు గాయాలు

గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14

నంద్యాల నుండి గిద్దలూరు వెళ్ళు రోడ్డు మార్గంలోని దొరబావి వంతెన వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ప్రయాణికుల కు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం ఇరుకు ప్రాంతంలో జరగటం తో వాహనాలు కిలోమీటర్ల దూరంలో నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ప్రమాద సూచిక బోర్డులు లేకపోవడశీ వల్లే ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం -బొబ్బూరి రమేష్

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 14**

న్యాయ కోవిదుడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న గ్రహీత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అన్నారు మండల కేంద్రంలోని సి ఎస్ పురం టిడిపి కార్యాలయంలో కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అధ్యక్షతన మంగళవారం టిడిపి శ్రేణులతో కలిసి అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించి నిధులను సమకూర్చాలని టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి యేసు రత్నం, బలభద్ర రవి, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు దాసరి మల్లికార్జున మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ ను కోరారు వెంటనే స్పందించి బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి దృష్టికి తీసుకెళ్లి విగ్రహ ఏర్పాటుకు అవసరమైన స్థలం, నిధులు సమకూర్చుటకు తన వంతు కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కుల వివక్షను నిర్మూలించి సమానత్వాన్ని స్థాపించడంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని తెలుగుదేశం పార్టీ ఎప్పుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి





పనిచేస్తుందన్నారు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు టిడిపి పార్టీని స్థాపించి పార్టీ సామాజిక న్యాయం లక్ష్యంగా ముందుకు సాగిందని, అదే బాటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరిస్తేనే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, మాజీ మండల టిడిపి అధ్యక్షులు పాలకొల్లు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, మాజీ ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, ఎస్సీ సెల్ టిడిపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లికార్జున, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు యేసు రత్నం, డిజిపేట మాజీ ఎంపీటీసీ గోదాసు జయరాములు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బలభద్ర రవి, మండల క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య, టిడిపి నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు, అమడసాని బాలకేశవరెడ్డి, చావా చంద్రశేఖర్, రేనాటి వెంకటేశ్వర్లు, వల్లపుశెట్టి వెంకట నారాయణ, దొనపాటి మోహన్ రెడ్డి, పాలపర్తి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు ఆత్మ గౌరవం అందించింది అంబేద్కర్

**వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్**





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 14**

సమాజంలో నిరాధారణకు గురై కుల మతాల పేరిట అణచపడుతున్న అణగారిన వర్గాలకు ఆత్మ గౌరవం అందించిన గొప్ప మహానుభావుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. అంబేద్కర్ 135జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని ప్రసంగించారు.భారత దేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్చా అనే విలువలు అందించిన మహాను భావుడు అంబేద్కర్ అని సమాజంలో ఉన్న అంటరానితానం అసమానతలు నిర్మూలించేందుకు పోరాడన్నారు. అంబేద్కర్ మహాశయుడు రచించిన భారత రాజ్యాంగం మహా గ్రంధమని రాజ్యాంగం కల్పించిన హక్కులు న్యాయపరంగా అందరికి అందాలని అన్నారు. తమ అధినేత ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాష్ట్రం నడిబొడ్డున అంబేద్కర్ అత్యంత అతి పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేసారని, దళితుల పట్ల, ఎస్టీ, బిసిల పట్ల ఆయనకు ఉన్న గౌరవమని అన్నారు.అంబేద్కర్ ఆశయ సాధనకు వై యస్ జగన్మోహనరెడ్డి అవిరళ కృషి చేసారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసారని అన్నారు.ఈ కార్యక్రమంలోప్రజా గాయకులు చుక్క నరసయ్య,సింగా ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలో అన్ని గ్రామాలలో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు తానికొండ మహేంద్ర ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరవలేనిది అన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి పుల్లారావు, ఎంపీడీవో సుజాత, ఏపీవో సుధాకర్, మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మండవ ప్రసాద్, పల్లపోతు రమేష్ బాబు, మండవ మురళీమోహన్, ఎంపీటీసీ గంధం స్వప్న, అనుమోలు సుధాకర్ బాబు, చుండి సింగయ్య, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను తీర్చిదిద్దటంలో అంబేద్కర్ తన శక్తి యుక్తులనును ధార పోశారు

**సామాన్యుల హక్కుల కోసం కృషి చేసిన మహనీయడు అంబేద్కర్**

**అంబేద్కర్ జయంతి వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల**



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**

గిద్దలూరు పట్టణంలోని క్లబ్ రోడ్డు వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1947 లో స్వాతంత్రం వచ్చిన తరువాత మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యం ఎన్నో రాష్ట్రాల , కులాలతో ఉన్నదని,అన్ని వర్గాలు , కులాలతో ఉండటానికి కారణం ఆ మహనీయుడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగ అని రాబోవు రోజుల్లో ఆయన కలలు నెరవేర్చే దిశగా మనం అందరము కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సామాన్యుల హక్కుల కోసం ఆయన చేసినకృషి వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో మండల పట్టణ నాయకులు , అధికారులు, జై భీమ్ అభిమానులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# భారతదేశం గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**కసినేపల్లి గ్రామంలో ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**




**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**

భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలు గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మంగళవారం కొమరోలు మండలం చింతలపల్లి పంచాయతీలోని కసినేపల్లె గ్రామంలో ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఆ సందర్భంగా ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి డాక్టర్ చిన్న నరసయ్య ,తదితర ప్రతినిధులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. చిన్న నరసయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యం నుంచి పేదరికంలో ఉంటూనే చదువుపై ఎంతో మక్కువ చూపారని, దీనితో ఆయన గొప్ప చదువులు చదివి గొప్ప మేధావిగా పేరుపొందారున్నారు. ఆ చదువులే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను గొప్ప మేధావిగా తీర్చిదిద్దాయని, అంతేగాక ఆయన తనలో ఉన్న మేధాశక్తితో భారతదేశానికి అవసరమైన లిఖిత రాజ్యాంగాన్ని నిర్మించి ప్రపంచ దేశాలలో పేరు ప్రఖ్యాతలు గడించారని పేర్కొన్నారు. కావున నేటి విద్యార్థులు కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని గొప్ప చదువులు చదివి మేధావులుగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు దళిత బహుజనులు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలతో పాటు సమానత్వం సాధించుటకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఆ కార్యక్రమంలో ఆ గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్త దీవెనమ్మ, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

# సోమవరప్పాడులో అంబేద్కర్‌కు ఘన నివాళి

## రాజ్యాంగ స్ఫూర్తిని చాటిచెప్పిన గ్రామస్తులు

**అద్దంకి ఆర్సి(పెన్ పవర్) ఏప్రిల్ 14**

సామాజిక సామరస్యత, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు కొరిశపాడు మండలం, మేదరమెట్ల గ్రామం, సోమవరప్పాడు కాలనీలో పండుగ వాతావరణంలో జరిగాయి. మంగళవారం ఉదయం నుండే దళిత వాడలు, ప్రధాన కూడళ్లు నీలి రంగు తోరణాలతో ముస్తాబయ్యాయి. విగ్రహ పరిసరాలను శుభ్రం చేసి, విద్యుత్ దీపాలతో అలంకరించిన నాయకులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జ్ఞానమే ఆయుధంగా అంబేద్కర్ పోరాటం స్ఫూర్తిదాయకం. వక్తలు మాట్లాడుతూ.. అంబేద్కర్ విద్యా ప్రస్థానాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి, దేశ తలరాతను మార్చే రాజ్యాంగాన్ని రచించిన మహా మనీషి అని కొనియాడారు. కేవలం రిజర్వేషన్లే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థ, నదుల అనుసంధానం, మహిళా హక్కుల కోసం ఆయన పడిన తపనను నేటి తరానికి వివరించారు. చదువు ద్వారానే ఆత్మగౌరవం లభిస్తుందని నమ్మిన ఆయన ఆశయాలను ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉద్ఘాటించారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి



ఉండటమే ఆయనకు ఇచ్చే అసలైన గౌరవమని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జజ్జర. ఆనందరావు, దామవరపు. ప్రసాద్, అఖిల్, రాజు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అంబేద్కర్ నామస్మరణతో గ్రామాన్ని చైతన్యపరిచారు.

# మండల వైసీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ఉలవపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 14:**

ప్రపంచ మేధావి , భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగినదని మండల వైసీపీ అధ్యక్షులు నన్నం పోతురాజు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఉలవపాడులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, పార్టీ ప్రజా ప్రతినిధులు మండలవైస్ యంపిపి కందుకూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీల అధ్యక్షులు సయ్యద్ ఫజల్, రాధా మాధవి (యంపిటిసి) పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల ధనకోటి, జిల్లా






బిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, యస్ సి సెల్ నాయకులు వెలిచెర్ల చంద్రశేఖర్, కట్టా శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సుల్తాన్ షరీఫ్, నియోజకవర్గ నాయకులు మర్లపాటి అధాం , మద్దసాని నవీన్ , చేవూరి శ్రీనివాస్ మూర్తి , టౌన్ అధ్యక్షులు మండల నాయకులు చేజెర్ల వెంకట్రామిరెడ్డి, మానం సుబ్బారావు, వత్సవాయి రమేష్ , సయ్యద్ దస్తగిరి సాహెబ్, సన్నెబోయిన సుధాకర్, జంపని అనురాధ, రాయపాటి శివ, సయ్యద్ సాహుల్ , దాసరి రాము , సుదర్శి శ్రీహరి, షేక్ అహ్మద్ భాషా, మేడిద ప్రేమనాథ్, చెలంచర్ల శ్రీనివాసులు, చింతం నిషాంత్ రెడ్డి ,తెడ్డు శ్రీనివాసరెడ్డి , రావూరి బాలయ్య , యర్రజోన్న మాధవ ,పాలెం లక్ష్మీ నారాయణ, లక్కంరాజు శ్రీనివాసరాజు, దాసరి రమేష్, సి హెచ్ శ్రీనివాసులు , మండల సోషల్ మీడియా ఆలూరి మధు తదితర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.సందర్భంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులు అని అన్నారు.సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించారని ఈ సందర్భంగా వారిని స్మరించుకున్నారు.

## పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**

పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొమరోలు స్వర్ణ గ్రామ కార్యదర్శి ఓ ఆర్ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయించిన పురస్కరించుకొని కొమరోలు లోని గ్రామ సచివాలయాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆ సందర్భంగా కార్యాలయ ఆవరణలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జనార్దన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతదేశ అభివృద్ధికి, ఔన్నత్యానికి డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం, అస్పృశ్యతలను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువరానిదని పేర్కొన్నారు.నేటి యువత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన చూపిన బాటలో పయనించాలని కోరారు. డాక్టర్ అంబేద్కర్ భారతదేశానికి లిఖిత రాజ్యాంగాన్ని అందించి భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా గొప్ప పేరు ప్రఖ్యాతలు గడించారని వివరించారు .ఆ కార్యక్రమంలో మూడు గ్రామ సచివాలయాల సుబ్బయ్య కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## పోకూరు లో డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**వలేటివారిపాలెం, పెన్ పవర్ ఏప్రిల్ 14**

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పోకూరు సచివాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు డా.బి.ఆర్అంబెడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి తేదేపా నాయకులు నవులూరి సుబ్బానాయుడు మరియు అధికారులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా ఉండి, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించారు. అందుకే ఈయనను “భారత రాజ్యాంగ పితామహుడు” అని అందరూ పిలుస్తారు అని అంటరానితనం మరియు కుల వివక్షకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసి . అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు.



# భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్‌కు ఘన నివాళులు

## ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**ఉలవపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 14:**
భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామ పంచాయితీ నందు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీరేపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ ఎంపీడీఓ సీ.హెచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు. తొలుత గ్రామ సచివాలయం నందు పంచాయతీ సెక్రటరీ కె.సుమలత ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రముఖ సామాజిక సంస్కర్త, మరియు అణగారిన వర్గాల ఆశాజ్యోతి అయిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సెక్రటరీ, స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సెక్రటరీ సుమలత మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాన్ని, సమానత్వాన్ని గుర్తుచేసుకునే రోజుగా ఇది నిలుస్తుందన్నారు. ఆయన రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా దేశానికి సమసమాజ స్థాపన దిశగా మార్గనిర్దేశం చేశారన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ, అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన కృషి, ఆధునిక భారతదేశ నిర్మాణంలో ఆయనను ఒక మహనీయునిగా నిలిపిందన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించి, ప్రజాస్వామ్యానికి పునాదులు వేశారన్నారు. అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడారని, ఆయన సేవలకు, అపారమైన కృషికి గుర్తింపుగా మరణానంతరం అంబేద్కర్ కు భారతరత్న అవార్డు లభించిందని సెక్రటరీ అన్నారు. ప్రస్తుత యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సెక్రటరీ తెలిపారు. నిరంతరం న్యాయం కోసం, సమానత్వం కోసం పోరాడిన అంబేద్కర్ చరిత్రలో గొప్ప నాయకుడిగా చిరస్థాయిగా నిలిచిపోయారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేయలేదని, దేశ ప్రజలందరికీ రాజ్యఫలాలు అందేలా కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా కులమత భేదాలు ఉండకూడదనే ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కే.సుమలత, గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కంరాజు నరేష్ వర్మ, పాటశాల విద్యాకమిటి చైర్మన్ తాటితోటి ప్రభాకరరావు, టిడిపి నాయకులు గొల్లపూడి సత్యం, గురవయ్య, నతానియేలు, ఆదినారాయణ, తిరుపతి, శివ, నరసింహ, సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ వెంకట్రావు, విజయ్ కుమారి, అంగనవాడి సిబ్బంది అనూష, పద్మావతి, కళ్యాణి, నాగరాజి, పగడాల అనూష, శ్రావణి, అరుణ, ప్రసన్న రాణి, గ్రామ వీఆర్ఏ కొండల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిపూడిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 14**
మద్దిపూడి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నాడు మద్దిపూడి మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టి కృషి చేయాలని కోరారు. అలాగే భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ బర్త్ డే కేక్ ను కట్ చేసి, అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భారత జాతి ముద్దుబిడ్డ అంబేద్కర్

### మాజి ఎమ్మెల్యే అన్నా రాంబాబు





**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 14**
ప్రపంచంలో భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను అత్యుత్తమంగా తీర్చిదిద్దుటలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తన శక్తి యుక్తులన్నింటినీ ధారపోసి భారత జాతికి ఎనలేని సేవలు అందించారని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు అన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక కోర్టు సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమానికి ఆయన రాజ్యాంగ రచనకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు బూర్జువా,పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సామాన్యుల హక్కుల కోసం కృషి చేశారని గుర్తు చేశారు.సామాన్యుల కోసం ఆయన తపించడం వెనుక అన్ని వర్గాల శ్రేయస్సును ఆయన దృష్టిలో ఉంచుకున్నారనే వాస్తవాన్ని నేటి తరం గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు కొండేపి వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ షంషేర్ అలీబేగ్, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచం తెచ్చిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన దార్ల..రత్న కుమార్

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ ఏప్రిల్ 14**
ప్రపంచం మెచ్చిన మహా నేత,నవ భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ జ్ఞాని,న్యాయ కోవిదుడు,దేశ దిక్సూచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు దార్ల రత్న కుమార్ తెలిపారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక కోర్టు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం నిర్వహించి ఘనమైన నివాళులర్పించారు..ఈ నేపథ్యంలో దార్ల రత్నకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలిపారు..భారత రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి హక్కులను ప్రసాదించి వారి అభివృద్ధికి తోడ్పడిన మహనీయుడని కొనియాడారు..సమాజంలో ఉన్న అంటరానితనం వివక్షతను రూపుమాపడానికి ఆజన్మాంతం పోరాడిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు..ప్రతి ఒక్కరూ చదువుకొని సమాజ అభ్యుదయానికి పాటుపడాలని కోరారు..ఈ కార్యక్రమంలో క్లాస్ వన్ కాంట్రాక్టర్,సామాజికవేత్త బత్తుల నరసింహారావు, లింగాల శ్రీను,జక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొమరోలు లో నీటి ఎద్దడి సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఈనెల 15వ తేదీన నియోజకవర్గంలోని ఎంపీడీవోలతో ప్రత్యేక సమావేశం.

### గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.

**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 14**
కొమరోలు లోని ఇస్లాంపేట తో పాటు పలు వీదులకు నీరు సరఫరా సక్రమంగా జరిగేందుకు తగు చర్యలు తీసుకుంటామని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కొమరోలు వచ్చిన సందర్భంగా పలువురు మహిళలు తమ వీధులకు నీరు సక్రమంగా రావడం లేదని, ఎమ్మెల్యే అశోక రెడ్డికి వివరించారు. ఇస్లాంపేటలోని పలు వీధిలోకి నీరు సరఫరా చేసే విద్యుత్ మోటారు, గోపానిపల్లెకు నీరు సరఫరా చేసే విద్యుత్ మోటారు మరమ్మతులకు గురికావడంతో గత నాలుగు ఐదు రోజులుగా కొమరోలు ఇస్లాంపేటలోని పలు వీధులకు, గోపానిపల్లి గ్రామానికి నీరు సరఫరా నిలిచిపోయిందని, అంతేకాక కొమరోలు పట్టణంలో దాదాపు 16 విద్యుత్ మోటార్లు ఉండగా, గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పేర్ గా ఒక్క విద్యుత్ మోటారు కూడా లేకపోవడంతో మరమ్మతులు గురైన మోటర్ ను రిపేరు చేయించి తిరిగి ఏర్పాటు చేయవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని, దీనితో ప్రజలు నీటి ఎద్దడికి గురవుతున్నారని పెన్ పవర్ ప్రతినిధి శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆయన స్పందిస్తూ, ఈనెల 15వ తేదీన గిద్దలూరులో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించనున్నట్లుగా చెప్పారు. ఆ సందర్భంగా గ్రామాలలో తలెత్తిన నీటి ఎద్దడి సమస్యతో పాటు అన్ని గ్రామాలకు సక్రమంగా నీరు సరఫరా చేసేందుకు అవసరమైన సూచనలు సలహాలు, ఆదేశాలు ఇవ్వనున్నట్లుగా చెప్పారు. కొమరోలు పట్టణంలో ఎన్ని విద్యుత్ మోటార్లు ఉన్నాయి? ఎన్ని మోటార్లు స్పేర్ గా ఉన్నాయి? ఇంకా ఎన్ని అవసరం అవుతాయి అనే విషయాలను ఎంపీడీవోతో కూలంకషంగా చర్చించి నీటి ఎద్దడి సమస్య శాశ్వత పరిష్కారం కల్పిస్తామని ఆయన తెలిపారు. అందువల్ల మండలంలోని ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, అన్ని గ్రామాలకు సక్రమంగా నీరు సరఫరా చేసేందుకు తగు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వివరించారు. కొమరోలు లోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం పాఠశాల వీధిలో



పైపుల ద్వారా మురికి నీరు వస్తున్నదని, ఆ వీధికి చెందిన మహిళలు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించి ఎంపీడీవోని పిలిపించి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీకు అందుబాటులో తమ సోదరులు ముత్తుముల సంజీవరెడ్డి ఉన్నారని సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లి వివరించి, సమస్యల పరిష్కారానికి సంజీవరెడ్డికి సహకరించాలని ,ఆ మేరకు తాను కూడా సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మహిళలకు హామీ ఇచ్చారు. ఆ కార్యక్రమంలో కొమరోలు సహకార సంఘం చైర్పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ , ఎడమకలు సహకార సంఘం అధ్యక్షులు బిజ్జం రవీంద్రారెడ్డి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు బిజ్జాల తిరుమలరెడ్డి, షేక్ హసీనా, గజ్జలకొండ నారాయణ, మాజీ కోఆప్షన్ నెంబర్ షేక్ నబి, బాదినేని పల్లె తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి, తదితర తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్ధవీడు మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**అర్ధవీడు, పెన్ పవర్, ఏప్రిల్ 14**
అర్ధవీడు మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. మంగళవారం అర్ధవీడు మండల కేంద్రంలో ని ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కాసిం పీరా మాట్లాడుతూ ఆర్థిక సామాజిక రాజకీయ విద్యా రిజర్వేషన్స్ ద్వారా భారత కులాల ఐక్యతకు ఏకీకరణ కొరకు అంబేద్కర్ గారు పాటుపడ్డారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బహుజన పరిరక్షణ సమితి నాయకులు దాసరియోబు, మాట్లాడుతూ భారతరత్న రాజ్యాంగ నిర్మాత సామాజిక సంస్కర్త విద్య వేత్త ఆర్థిక నిపునుడు న్యాయ గోవిదుడు ప్రగాఢ దేశభక్తుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు స్థానిక ఎంపీడీవో. షేక్. కాసిం పీరా. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్. శివ నాచారయ్య. రెవెన్యూ సిబ్బంది. హాజరయ్య. బండి వెంకటేశ్వర్లు. మోత శ్రీనివాసులు. మంద ప్రసంగి. తదితరులు పాల్గొని ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి నివాళులు అర్పించారు. స్థానిక ఎంపీడీవో అధ్యక్షతన ఈ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా బహుజన పరిరక్షణ సమితి నాయకులు దాసరియోబు, డి రఘు, బిజెపి సీనియర్ నాయకులు జి వి రమణారావు. మాజీ సర్పంచ్ మునగల వసంతమ్మ. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శివ నాంచారయ్య, రెవిన్యూ సిబ్బంది. బహుజన నాయకులు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి. జే బీ. సత్యానంద్, ప్రసాద్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## తరాలు మారిన చెరగని సంతకం బాబా సాహెబ్ అంబేద్కర్

### టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 14**
పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం స్వేచ్ఛ, సమానత్వం, అందడంకోసం రెండు సంవత్సరాల, పదకొండు నెలల పద్దెనిమిది రోజులపాటు కష్టించి భారత రాజ్యాంగం రచించాడని, తరాలు మారిన చెరగని సంతకం బాబా సాహెబ్ అంబేద్కర్ అని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు.అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెఏసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని కుల వివక్షను తొలగించడానికి అంబేద్కర్ మహాశయుడు ఆయన జీవితాన్నే అంకితం చేసాడని, ఆయన ఆశయసాధనకు అందరు కృషి చేయాలన్నారు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత్రుత్వంలోని కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయ సాధన కోసం, అంబేద్కర్ స్ఫూర్తితో పరిపాలన సాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలా జెఏసి నాయకులు సింగా ప్రసాద్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, నాయకులు చేకూరి సుబ్బారావు, మైనార్టీ నాయకులు షేక్ ఇస్మాయిల్, మంత్రునాయక్, కె, సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీ వివేక డిగ్రీ విద్యార్థి ప్రతిభ

**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**
తమిళనాడులోని తాజంబూర్‌లో ఈనెల 12న జరిగిన జాతీయ స్థాయి 20-20 క్రికెట్ టోర్నమెంట్‌లో కందుకూరుకు చెందిన బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థి నల్లమల్లి మహేష్ అద్భుత ప్రతిభ కనబరిచారు. సిఎన్ సిఎ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో ఏపీ జట్టు, తమిళనాడు జట్టుపై ఘనవిజయం సాధించింది. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన మహేష్‌ను సోమవారం కళాశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ మహేష్ ప్రస్తుతం శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో ఫస్ట్ ఇయర్ బిసిఏ చదువుతున్నాడని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి జాతీయ స్థాయిలో కళాశాలకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని కొనియాడారు.తమ విద్యాసంస్థల్లో అకడమిక్ అంశాలతో పాటు ఎన్.సి.సి , క్రీడలకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి.బాల భాస్కరరావు,బి. నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, ఇంచార్జి శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి అధ్యాపక బృందం పాల్గొని మహేష్‌కు అభినందనలు తెలియజేశారు.



# చిన్నారుల మృతిపై దిగ్భ్రాంతి





**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 14**

బోయలపల్లి గ్రామంలోని నీటికుంటలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన విషయంపై ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబులు దిగభ్రాంతీ వ్యక్తం చేసారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రభుత్వఆసుపత్రికి చేరుకొని మృత దేహాలను పరిశీలించి,మృతుల తల్లి దండ్రులను పరామర్శించారు.పిల్లలు మన భవిష్యత్ అని భద్రత కోసం ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు విద్యార్థుల తల్లి దండ్రులకు ఓదార్చి అధైర్యపడవద్దని సూచించారు. వ్యవసాయం కోసం నీటి కుంటలు ఏర్పాటు చేసుకునే వారు సరైన రక్షణ వలయంతో జాగ్రత్తలు పాటించాలన్నారు.వీరి వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంజలి ఘటించారు.

# కేజీబీవీలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 14**

మండల కేంద్రంలోని సి.ఎస్. పురం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అధ్యక్షతన కేజీబీవీ సిబ్బంది విద్యార్థినిలు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మాట్లాడుతూ, అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అపూర్వ సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ విశ్వసించారని, విద్యార్థులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. సమానత్వం, న్యాయం, స్వాభిమానం వంటి విలువలను జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ కళాశాల సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

**దొనకొండ ఏప్రిల్ 14 పెన్ పవర్**

మండలంలోని గంగదేవి పల్లి గ్రామం నందు మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేశారు. జాయ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ గుడిమెట్ల అబ్రహం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివి మన అందరం ప్రశాంతంగా జీవించగలుగుతున్న అంటే ఆ మహానుభావుడు చేసిన త్యాగమన్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేకల యోహాను మాట్లాడుతూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వై ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరి వాడని స్వతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త రాజకీయ నాయకుడు తొలి న్యాయశాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎగ్గొని చిన్నయ్య నూనె డేవిడ్సన్ పల్లె మణిందర్ ఎండ్లూరి ప్రసాదు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# యస్ టి యు ఆధ్వర్యంలో డా.బి ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 14**

డా బి. ఆర్ అంబేద్కర్ జయంతి, యస్ టి యు గిద్దలూరు డివిజన్ తరుపున ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంనకు ఏఐఎఫ్ ఈటిఒ జాతీయ కార్యదర్శి , యస్ టి యు మార్కాపురం జిల్లా ఇన్చార్జి పిల్లి రమణ రెడ్డి, యస్ టి యు మార్కాపురం జిల్లా అధ్యక్షులు టి.కె.యస్ ప్రసాద్, యస్ టి యు జిల్లా గౌరవ సలహాదారులు యస్ వి రాఘవ రెడ్డి, యస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ ఎమ్ బాల గురవయ్య ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు .ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రూపకర్త మాత్రమే కాదు, గొప్ప సామాజిక విప్లవకారుడు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారు. మహద్ సత్యాగ్రహం ద్వారా దళితులకు నీటి హక్కు కోసం, అలాగే హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు ఆస్తి హక్కు కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమం నకు, జిల్లా కౌన్సిలర్స్ శివాపురం రమేష్ బాబు, యస్ గురవయ్య, ఎన్ ఖాదర్ బాష, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు యస్ భాస్కర్ రెడ్డి, పి రామ్ ప్రసాద్ , గోళ్ల శ్రీనివాసులు, జె ఎమ్ శివ ప్రసాద్, ఎన్ ఆర్ చంద్ర మోహన్ , ముత్యాల మద్దులేటి, ముత్యాల రంగస్వామి, పులి వెంకటేశ్వర్లు, రమేష్ బాబు, విజయ్ రాజ్ , ఏ వి రమణ, దుర్గా ప్రసాద్ , బెల్లం వేణు గోపాల్ , బెల్లంకొండ శ్రీనివాసులు, జాన్సన్ , రవి చంద్రా రెడ్డి, యస్ వి ప్రసాద్ , శ్రీను, రాజ నరసింహా, శివ శంకర్ ,కె. ప్రతాప్ రెడ్డి, సంపత్ కుమార్, సూరె చెంచయ్య, యేలం వేణు గోపాల్ , కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ చే విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం కేంద్రం నందు డా బి.ఆర్ . అబేంద్కర్ జయంతి సందర్భంగా యస్ టి యు ఏపి మార్కాపురం ఢ తర్లుపాడు మండలశాఖలు సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలల నందు చదువుచున్న విద్యార్థినీ విద్యార్థులకు బి ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాస రచన పోటీలు నిర్వహించి అందులో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు యస్ టి యు మార్కాపురం మండల అధ్యక్షులు అక్కల నారాయణ గారి అధ్యక్షతన బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత చే మెమొంటోలు,




ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, లింగ సమానత్వం కోసం, విద్యాభివృద్ధి కోసం ఆయన పోరాడారు. "చదువుకోండి, సంఘటితం కాండి, పోరాడండి" అనే ఆయన సందేశం నేటి యువతకు ఆదర్శం అని కొనియాడారు. యస్ టి యు విద్యార్థులలో అంబేద్కర్ స్ఫూర్తిని నిలుపుటలో నిర్వహించిన ఈ కార్యక్రమం చాలా అభినందనీయమైనదని, యస్ టి యు కార్యవర్గ సభ్యులను ప్రశంసించారు. జాతీయస్థాయిలో నిర్వహించిన అథెలిటిక్స్ నందు థాయిలెండ్ లో జరిగే పోటీలకు ఎంపిక అయిన యస్ టి యు సభ్యురాలైన శ్యామలని కలెక్టర్ చే సన్మానించారు కార్యక్రమం అనంతరం కలెక్టర్ ను యస్ టి.యు ఏపి తరుపున దుశ్శాలువ, బోకేతో ఘనంగా సన్మానించారు జరిగినది. ఈ కార్యక్రమంనకు గౌరవ అతిథులుగా ఎఐఎఫ్ఈటిఒ జాతీయ కార్యదర్శి పిల్లి రమణారెడ్డిగారు, యస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంగళరెడ్డిగారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. యర్రయ్య గారు, యస్ టి యు మార్కాపురం జిల్లా అధ్యక్షులు టి.కె.యస్. ప్రసాద్ , ప్రధానకార్యదర్శి దేశా నాయక్, ఆర్థిక కార్యదర్శి గాలెయ్య, ఉపాధ్యాయవాణి కన్వీనర్ యూసఫ్ షరీఫ్ , రాష్ట్ర కౌన్సిలర్ డి. తిరుపతి రెడ్డి , జ్యోతిగారు, జిల్లా కౌన్సిలర్స్



యస్ గురవయ్య , శ్యామల , మార్కాపురం, తర్లుపాడు, కనిగిరి, గిద్దలూరు, కొమరోలు మండల అధ్యక్ష, ప్రధాన ఆర్థిక కార్యదర్శులు కె. జగన్ బాబు , తుమ్మా. వెంకటేశ్వర రెడ్డ, పాశం రామ్ ప్రసాద్ , టి. వెంకట రమణ, జె.ఎమ్ శివ ప్రసాద్ , అబ్దుల్ నజీర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## వేడుకలలో పాల్గొన్న నరాల శ్రీనివాసులరెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 14**

బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు దేశాభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాసులు రెడ్డి అన్నారు మండల కేంద్రం పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో కనిగిరి బీజేపీ పట్టణ అధ్యక్షులు నారాయణరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ సమాజాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ సమానత్వ సమాజ నిర్మాణం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలో అంటరానితనం నిర్మూలన, వివక్షపై అలుపెరగని పోరాటం చేశారని భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచంలో భారతదేశానికి గుర్తింపు తెచ్చారని అన్నారు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి సీనియర్ నాయకులు ముక్కు వెంకటరెడ్డి, తిప్పలూరి శ్రీనివాసులు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెల గోమ్స్, మస్తానయ్య, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నీటి కుంటలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి

## బోయలపల్లిలో విషాదం, మృత దేహాలతో రోడ్డుపై ధర్నా







**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 14**

ప్రమాదవశాత్తు వ్యవసాయ నీటి కుంటలో పడి ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్ద బోయలపల్లి ఎస్సి కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు అంబేద్కర్ జయంతి సెలవు రోజు కావడంతో ఎస్సి కాలనీ పక్కన ఉన్న అరటి తోటలో అరటి పండ్ల కోసం నలుగురు విద్యార్థులు కలిసి వెళ్లారు.అరటి పండ్లు కోసుకొనే సమయంలో కాళ్లకు మట్టి అంటుకోవడంతో పక్కనే ఉన్న వ్యవసాయ నీటి కుంటలో కాళ్ళు కడుకునేందుకు దిగిన క్రమంలో కొమ్ము శశి కుమార్,బోయలపల్లి దీపాన్ జారీ నీటి కుంటలో పడ్డారు.పక్కనే ఉన్న మరో ఇద్దరు చిన్నారులు పరుగెత్తుకుంటూ వెళ్లి విషయం కాలనీలో చెప్పారు.దింతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు.హుటాహుటిన ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ అజయ్ కుమార్ స్వయంగా నీటి కుంటలోకి దిగి చిన్నారులను ఒడ్డుకు చేర్చారు.అప్పటికే కొమ్ము శశి కుమార్ (12),బోయలపల్లి దీపాన్ (10) అనే ఇద్దరు చిన్నారులు మృతి చెందారు.పోస్టుమార్టం నిమిత్తం చిన్నారుల మృతదేహాలను యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది.కూలీ పనులు చేసుకుంటూ తమ పిల్లలను చదివించుకుంటు అల్లారుముద్దుగా పెంచుకుంటున్న చిన్నారులు మృతి చెందడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.కొమ్ము శశి కుమార్ తల్లిదండ్రులు కొండయ్య,మరియకుమారి కూలీ పనుల నిమిత్తం పల్నాడు జిల్లా దైదా గ్రామానికి వలస వెళ్లారు.శశి కుమార్ మరణ వార్త తెలియడంతో వెంటనే ఆసుపత్రి కి చేరుకొని కన్నీళ్ల పర్యమయ్యారు..ఈ సంఘటన తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిల్చింది.తల్లిదండ్రులు తమ బిడ్డలను కోల్పోయి విగతజీవులుగా పడి ఉండటం చూపరులను కంటతడి పెట్టించింది.

**న్యాయం చేయాలంటూ ధర్నా, నిరసన**

తమ ఇద్దరు చిన్నారులను బలికొన్న నీటి కుంట నిర్వాహకుడిపై చర్యలు తీసుకుని తమ కుటుంబాలకు న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై దాదాపు రెండు గంటలు ధర్నా నిరసన చేపట్టారు. ఇద్దరు చిన్నారుల మృత దేహాలతో రెండు రోడ్డులపై ఆందోళన చేపట్టాడంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సి ఐ అజయ్ కుమార్, యస్ ఐ దేవకుమార్ లు సంఘటన స్థలానికి చేరుకొని చర్చలు జరిపి ఆందోళన విరమింప చేసారు.

# అర్ధవీడు మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుక





**అర్ధవీడు, పెన్ పవర్, ఏప్రిల్ 14**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఎస్సీ బాలు రాష్ట్రంలో నేడు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సమైక్య అధ్యక్షులు పానుగంటి మనోజ్ కుమార్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన లౌకిక రాజ్యము అందరికీ రాజ్యాంగఫలాలు రిజర్వేషన్ అందాలంటే అంబేద్కర్ యొక్క కృషి ఎంతో ముఖ్యమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధనరాజు, మండల నాయకులు షాలేము రవి ఎలిఫూజ్ మనోహర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. తదుపరి స్థానిక ఎస్సై శివ నాంచరయ్యను కలిసి అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** టెక్కలి లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైఎస్సార్సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త. లిపేరాడ తిలక్ మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. వైయస్సార్ సిపి ఎస్సి సెల్ విభాగం ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com